విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

కవయిత్రి మొల్ల చిరస్మరణీయులు

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-భీమవరం: తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్ల చిరస్మరణీయులని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ అన్నారు. బుధ వారం జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్ల జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టరు, జిల్లా జాయింటు కలెక్టరు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రామాయణాన్ని అతి సులువైన పదాలతో తెలుగులో రాసి తన సరళమైన పదజాలానికి అందరూ ముగ్ధులయ్యేలా చేసినవారు కవయిత్రి మొల్ల అన్నారు. ఆమె వ్రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెంది, రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేసి, అధికార కార్యక్రమంగా మొల్ల జయంతి మహోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కె.సి. హెచ్.అప్పారావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి.గణపతిరావు, జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో పి.పాపారావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్‌గా ప్రవీణ్ ఆదిత్య బాధ్యతలు

విశాలాంధ్ర-భీమవరం: జిల్లా జాయింటు కలెక్టరుగా సి.వి.ప్రవీణ్ ఆదిత్య బాధ్యతలు చేపట్టారు. బుధవారం జిల్లా జాయింట్ కలెక్టరు ఛాంబరులో సి.వి.ప్రవీణ్ ఆదిత్య జిల్లా జాయింటు కలెక్టరుగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, జిల్లా కలెక్టరు కార్యాలయం, జిల్లా జాయింటు కలెక్టరు కార్యాలయం, జిల్లా రెవెన్యూ అధికారి కార్యాలయ అధికారులు, సిబ్బంది కొత్త జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్యను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

ఎస్ఇబి సూపరింటెండెంట్‌గా గణపతి

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్: ఏలూరు జిల్లా అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్‌గా ఎ.గణపతి బాబు బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు జిల్లా ఎస్పి డి. మేరీ ప్రశాంతిని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నాటు సారా,గంజాయి అక్రమ అమ్మకాలు, రవాణా జరగకుండా నిరోధించాలని సూచించారు. జిల్లాలో నాటు సారా,గంజాయి అక్రమ అమ్మకాలు జరగకుండా తగిన విధంగా ముందస్తు చర్యలను తీసుకోవాలని, సూచనలు, సలహాలు, ఆదేశాలు ఇచ్చారు.

ఈవియం గోదాంను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-భీమవరం: ఈవీఎంలను భద్రపరిచిన స్థానిక గోదాంను జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ బుధవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా గోదాముకు వేసిన సీళ్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈవియంల రక్షణ, భద్రతకు సంబం ధించిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలిం చారు. నియోజకవర్గానికి సంబంధించి సెక్టారు అధికారులకు, సిబ్బందికి ఈసీఐ నిబంధనల మేరకు ఓటింగు యంత్రాలపై శిక్షణ ఇచ్చే నిమిత్తం ఒక్కొక్క నియోజక వర్గానికి 15 ఈవియంలు చొప్పున ఆయా నియోజక వర్గాల తహశీల్దార్లుకు అందజేయడం జరిగింది. తొలుత పర్యవేక్షణ రిజిష్టరులో జిల్లా కలెక్టరు సంతకం చేశారు. ఈవియం గోదాం వద్ద విధులలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గార్డులకు పలు సూచనలను జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ జారీ చేశారు. జిల్లా జాయింటు కలెక్టరుగా సి.వి ప్రవీణ్ ఆదిత్య పదవీ బాధ్యతలు చెపట్టిన అనంతరం ఈవియం గోదాం వద్ద జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్‌ను కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందజేసి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు సి.వి ప్రవీణ్ ఆదిత్యకు అభినందనలు తెలిపారు. గోడౌన్ ల తనిఖీ సందర్భంలో జిల్లా కలెక్టరు వెంట జిల్లా జాయింటు కలెక్టరు సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు వున్నారు.

15న వినియోగదారుల హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-ఏలూరు: ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏలూరు సి.ఆర్. రెడ్డి డిగ్రీ కాలేజిలోని ఆడియో విజువల్ హాల్‌లో ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం గం.3.30 నుండి 5.30 వరకు జిల్లాస్థాయి ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫోరమ్, డిస్ట్రిక్ట్ హెడ్స్ ప్రివెంటివ్ మెడిసిన్ డిపార్ట్‌మెంట్, మెడికల్అండ్‌హెల్త్ డిపార్ట్‌మెంట్, లీగల్ మెట్రాలజీ, డిస్ట్రిక్ట్ కన్స్యూమ్ ఇన్ఫర్మేషన్ సెంటర్, మండల్ కన్స్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లు, ఇతర వినియోగదారుల సంబంధిత విభాగాలవారు పాల్గొంటారని ఆమె తెలిపారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - చిగురుకోట

ముదినేపల్లి మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2024 తేది : 12-03-2023

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, చిగురుకోట గ్రామ పంచాయతీకి 2024-2025 సంవత్సరమునకు కాంట్రాక్టు పద్ధతిపై రోజువారి వేతనంపై కాంట్రాక్టు లేబరుగా వినియోగించుకొనుటకు **దీ. 18-03-2024వ తేది చిగురుకోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 12.00 గం॥ల వరకు** గ్రామ పంచాయతీ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడి అదేరోజు అప్పటికి హాజరుగా ఉన్న టెండరుదారుల సమక్షంలో **మధ్యాహ్నం 02.00 గం॥లకు** సీల్డు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు సమయమునందు తెలుసుకొనవచ్చును.

వ	పని వివరము	పని కాలపరిమితి	ధరావత్తు
1	పారిశుధ్య సిబ్బంది (2) ఇద్దరు	1-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ.1000/-
2	పిడబ్ల్యుఎస్ స్కీము నిర్వహణ (1) వ్యక్తి	1-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ.1000/-
3	వీధిలైట్ల నిర్వహణ (1) ఒక వ్యక్తి	1-4-2024 నుండి 31-3-2025 వరకు	రూ.1000/-

గమనిక : 1) సదరు పనులు నిర్వహణ పూర్వ అనుభవం ఉన్నవారికి, ప్రస్తుతం పనిచేయుచున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) సదరు పనులకు పేమెంటు గ్రామ పంచాయతీ నిధులను బట్టి ఇవ్వబడును. 3) ఇతర ఏ విషయములనందైనను గ్రామ పంచాయితీ చిగురుకోట వారిదే తుది నిర్ణయం.

సం/- శ్రీమతి చొప్పర వెంకటరమణ, సర్పంచ్ — సం/- కె.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి

చక్కటి రాత... మార్కుల మోత

సాధనతో ఒత్తిడికి చెక్

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: పదవ తరగతి విద్యార్థులు రాత్రి, పగలు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. సరైన సమాధానం రాసినా పేపర్ దిద్దే వారికి అర్థమైనప్పుడే నూరు శాతం మార్కులు వస్తాయి. ఎందుకంటే చక్కటి దస్తూరి కీలకం. విద్యా సంవత్సరంలో నేర్చుకున్న పాఠ్యాంశాలపై ప్రశ్నలకు జవాబులు మంచి దస్తూరితో రాస్తే మంచి మార్కులు సాధించవచ్చునని గతంలో పరీక్ష పత్రాలు దిద్దిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు చెబుతున్నారు. అందమైన దస్తూరి పరీక్షల సమయంలో కీలకంగా మారనుందని సూచిస్తున్నారు. ఈనెల 18 నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వీటిలో చేతిరాత మెరుగుపై వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అక్షరాలు పొందికగా, గుండ్రంగా వ్రాసేలా రోజు అరగంట సమయం సాధన చేయిస్తున్నారు. కొన్ని మెళకువలు పాటిస్తే చక్కటి దస్తూరి సొంతమవుతుందని సూచిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లాలో మొత్తం 32,355 మంది పదో తరగతి పరీక్షలు రాస్తుండగా వీరిలో 16,760 మంది బాలురు, 15,595 మంది బాలికలు ఉన్నారు. రెగ్యులర్ విద్యార్థినీ విద్యార్థులు 24,125 కాగా ప్రైవేటు విద్యార్థినీ విద్యార్థులు 8,230 మంది ఉన్నారు. పది పరీక్షలకు పశ్చిమగోదావరి జిల్లాలో మొత్తం విద్యార్థులు 27,426 కాగా వీరిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 13,446 , ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు 7,895 , ఫెయిల్ అయిన విద్యార్థులు 6085 మంది ఉన్నారు.

సూచనలివే...

పరీక్ష గదిలో తొలుత ప్రశ్నా పత్రాన్ని ఆసాంతం చదవాలి. జవాబు రాయబోయే ప్రశ్నను పూర్తిగా అర్థం చేసుకోవాలి. ప్రశ్న అర్థమైతే ఎలాంటి తడబాటు, ఒత్తిడి లేకుండా చక్కగా వ్రాయగలుగుతారు. బాగా వచ్చిన జవాబును చక్కటి దస్తూరి తో వ్రాయడం ప్రారంభించాలి. దీన్ని చివరి ప్రశ్న వరకు కొనసాగించాలి. కొట్టివేతలు లేకుండా అక్షరాలు గుండ్రంగా వ్రాయాలి.కొట్టి వేయాల్సి వచ్చినప్పుడు చిన్న గీత పెడితే సరిపోతుంది. విరామ చిహ్నాలు తప్పనిసరిగా పాటించాలి. చిత్రపటాలు, గ్రాఫులు, బొమ్మలను ఆకట్టుకునేలా పెన్సిల్ తోనే గీయాలి.

సాధన చేయాలి

తరగతి గదిలో స్టడీ అవర్స్‌తో పాటు చేతిరాత సాధన చేయాలి. చక్కటి దస్తూరి తో సమాధానాలు రాస్తే విద్యార్థికి అలసట కూడా ఉండదు. చక్కగా వ్రాసి వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థులు వారి శైలిని అనుకరించి అలవాటు చేసుకోవాలి. ఒక్కసారి అలవాటైన దస్తూరి ఎప్పటికీ అలాగే ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

అక్షరమాల ఓ ఆయుధం

మంచి ఫలితాల సాధనకు చక్కటి అక్షరమాల ఓ ఆయుధం. సమాధాన పత్రం ఉపాధ్యాయుడికి ఆ పత్రం అందంగా కనిపించడం వల్ల మార్కులు పెరిగే అవకాశం ఉంటుంది. పాఠ్యాంశాల పునఃశ్చరణతో పాటు గుండ్రని చేతిరాతపై పట్టు సాధించాలి.

ఒత్తిడికి చెక్

ఒత్తిడి సమస్యతో బాధపడే విద్యార్థులు ముందు ప్రశాంతంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. పరీక్షలు రాయడమే తప్ప పాస్, ఫెయిల్ గురించి, మార్కులు ఆలోచించవద్దని, వచ్చిన అంశాలను పేపర్ పై ప్రజెంట్ చేయడంపై దృష్టి సారించాలంటున్నారు. కొత్త అంశాలపై దృష్టి సారించకుండా ఇప్పటివరకు చదివిన పాఠ్యాంశాలపైనే పునఃశ్చరణ చేసుకోవాలని చెబుతున్నారు. స్మార్ట్ ఫోన్ లకు అలవాటు పడిన విద్యార్థులు పరీక్షలు పూర్తి అయ్యేవరకు వాటి జోలికి వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది.

స్థానిక సమస్యలు పరిష్కరించాలి

శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్

విశాలాంధ్ర-పోడూరు: మండలంలోని పంచాయతీ సర్పంచులు ప్రతీ మండల పరిషత్ సమావేశంలో పాల్గొని స్థానిక సమస్యలపై అధికారులతో సంప్ర దించి పరిష్కారం అయ్యేలాగా కృషి చేయాలని శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ అన్నారు. ఆచంట పాలకొల్లు నియోజకవర్గాలలోని పోడూరు మండల సర్వ సభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా రవీంద్ర నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ గ్రామ సుపరిపాలనకు మండలి వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో ప్రజా జీవనానికి ఉన్నత అవకాశాలను కల్పించాలన్నారు. ఎంపీపీ ఎం. సుమంగళి, జడ్పీటీసీ వి. పెద్దిరాజు, ఎంపీడీఓ సుహాసిని, మురళి కృష్ణ, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.అంతకుముందు ఆచంట నియోజకవర్గం పెనుగొండలో శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో కూనపురెడ్డి చినబాబు కాపు కల్యాణ మండపాన్ని , కోతలపర్రులో రజకుల కమ్యూనిటీ హాలు సచివాలయం ను రవీంద్ర నాథ్ ప్రారంభించారు.

సబ్ రిజిస్టర్ కార్యాలయం తనిఖీ

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తహశీల్దార్ కే. స్లీవ జోజి బుధవారం సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కార్యాలయంలో రెగ్యులర్ ఉద్యోగులు కాకుండా ముగ్గురు బయటి వ్యక్తులు విధులు నిర్వహించడాన్ని తహశీల్దార్ గుర్తించారు. సబ్ రిజిస్ట్రార్ కోర్టు పని మీద వెళ్లడంతో కార్యాలయ సిబ్బంది రిజిస్ట్రేషన్ లు చేస్తున్నారు.సబ్ రిజిస్ట్రార్‌కు చెందిన కంప్యూటర్‌లో బయటి వ్యక్తి పనిచేయడం తో కార్యాలయ సిబ్బంది వద్ద లిఖిత పూర్వకంగా వివరాలు సేకరించారు.సేకరించిన వివరాల ను జిల్లా కలెక్టర్ కు పంపుతామని ఆయన తెలిపారు.ఆయనతో పాటు డి. టి.రమేష్,వి. ఆర్వోలు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్: మసాజ్ సెంటర్ల పేరుతో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడతామని రెండవ పట్టణ సీఐ ప్రభాకర్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా నూజివీడు, ఏలూరు నగరములోని 1,2,3, పట్టణ పోలీస్ పరిధిలో ఉన్న మసాజ్ సెంటర్లను అధికారులు అందరూ ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మసాజ్ సెంటర్ల నిర్వాహకులతో మాట్లాడుతూ మసాజ్ సెంటర్ల పేరుతో అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు.ప్రజలకు ఏదైనా సమాచారం తెలిసిన యెడల డయల్ 100,112 కు, ఏలూరు పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8332959175 కు అసాంఘిక కార్యకలాపాల వివరాలను తెలపాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసు అధికారులు తెలిపారు.ఈ దాడులలో రెండవ పట్టణ ఎస్ఐ సాదిక్, ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE : AT KAIKLAUR
O.S. No.60/2015

Between:
Karnati Ramulu ... Plaintiff
And
1. Bandi Ramanayya (Died)
2. Bandi Vanaja
3. Bandi Sateesh
4. Bandi Mahendra ... Defendants

To,
D-2. **Bandi Vanaja,** W/o. Late Ramanayya, R/o. Velampeta, Kaikalur village and Mandal, Krishna District, Kaikalur JCJC.,

పై నెంబరు దావాను వాది, ప్రతివాదుల పై ప్రొంశరీ నోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం దాఖలు చేసి యున్నారు. సదరు దావాలోని 2వ ప్రతివాదికి శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను 2వ ప్రతివాది సమన్లు పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు అమలుకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారం మీరు **ది. 22-03-2024వ** తేదీన ఉదయం **10:30** గం॥లకు పై కోర్టు నందు స్వయముగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై అక్షేపణలున్న తెలుపుకొా నవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి ఉత్తర్వులు పొందబడును.

వాయిదా తేది: 22-03-2024.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

శ్రీమతి బి.ఇందిర
వాది తరపు న్యాయవాది, అడ్వకేటు, కైకలూరు,
ఫోన్ నెం. 93473 71099

ధూమపానం మానుకోవాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : ధూమపానం అలవాటు మానవ శరీర అవయవాలను నిర్వీర్యం చేస్తుందని , ధూమపానం అలవాటు మానుకోవాలని ప్రభుత్వ సబ్ డివిజన్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు రొక్కాల నాగ బుజ్జి అన్నారు. ధూమపాన నిరోధక దినోత్సవం సందర్భంగా బుధవారం ఒక ప్రకటన విడుదల చేసారు. సిగరెట్, బీడీ , చుట్ట వంటి పొగ ఉత్పత్తుల ద్వారా ఊపిరితిత్తులు పాడైపోయి గుండె జబ్బులు , ఊపిరితిత్తుల క్యాన్సరు వ్యాధి సోకు తుందని అన్నారు. అలవాటు మానుకోవడానికి ప్రభుత్వ హాస్పటల్ వైద్యులను సంప్రదించి ప్రత్యేకంగా మందులు వాడాలని అన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య

విశాలాంధ్ర-భీమవరం: ఎన్నికల ప్రవర్తన నియమావళి నియమ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉండి అసెంబ్లీ నియోజకవర్గ సెక్టార్ అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్, ఉండి రిటర్నింగ్ అధికారి సి వి ప్రవీణ్‌ఆదిత్య ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికల శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల పట్ల బాధ్యతతో పని చేయాలన్నారు. సెక్టార్ అధికారులు తరచూ బూత్ లెవెల్ అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉండి అసెంబ్లీ నియోజకవర్గం. ఉండి, కాళ్ల, పాలకోడేరు, ఆకవిడు సెక్టార్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు మృతికి సంతాపం

విశాలాంధ్ర-కామవరపుకోట : గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డులో పనులు నిర్వహిస్తున్న క్రేన్ ఢీకొని మృతి చెందిన కొయ్యలగూడెం మండలం తిమ్మన్న కుంట సిపిఐ మండల శాఖ కార్యదర్శి దగాని వెంకటేశ్వరరావు మృతికి కామవరపుకోట మండల సిపిఐ సహాయ కార్యదర్శి కే బుచ్చిబాబు సంతాపం తెలిపారు. ఆయన మృతి చెందడంతో తిమ్మన కుంటలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈయన మృతికి సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఏమంటా స్వామి దాసు, ధర్మయ్య, టి రావులమ్మ, జి. సత్యనారాయణ, చనమాల శ్రీనివాసరావు తదితరులు సంతాపం తెలిపారు.

జనసేన అభ్యర్థిగా పులపర్తి

విశాలాంధ్ర -భీమవరం: జనసేన భీమవరం అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పేరును పార్టీ కార్యాలయం అధికారికంగా ప్రకటిం చింది. రామాంజనేయులు జనసేన తరఫున పోటీ చేస్తారని గత కొన్ని నెలలుగా వార్తలు వినిపిస్తున్నాయి. వాటిని నిజం చేస్తూ ఆయనకు జనసేన టికెట్ ప్రకటించింది. సౌమ్యుడు, మృధు స్వభావి, మితభాషి, ఆర్థికంగా బలమైన అభ్యర్థి కావడం, నియోజకవర్గ స్థాయిలో ఆయనకు ఉన్న పరిచయాలు బంధుత్వాలు రెండు దఫాలు ఎమ్మెల్యే చేసిన అనుభవం ఆయనకు కలిసి వచ్చాయి. కృష్ణా జిల్లా చినగొల్లపాలెంలో జన్మించిన ఆయన విద్యాభ్యాసం చాలా వరకు భీమవరంలో ఆయన మేనమామ ఇంటి వద్దే జరగడం నియోజకవర్గం పరిధిలో చిన్న నాటి నుండి స్నేహితులుపరిచయాలు, బంధుగణం పెద్ద సంఖ్యలో ఉన్నారు.

ఏలూరు నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి.4041/2012/ఎ1 తేది: 07.03.2024

బహిరంగ వేలము నోటీసు

ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోగల ఈ దిగువ ఉదహరించిన వివిధ మున్సిపల్ కాంప్లెక్స్‌లోని ఖాళీగా ఉన్న షాపు రూములు బహిరంగ వేలము ద్వారా కేటాయించుటకుగాను ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 56, తేది.05.02.2011 మరియు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 198, తేది.08.05.2012 నందలి నిబంధనలు మరియు పశ్చిమ గోదావరి జిల్లా గెజిట్ సప్లిమెంట్ సంఖ్య 76, తేది. 23.8.2014 ప్రకారము ఆదివారంపు పేట, లవేటి అప్పలస్వామి మార్కెట్, మెయిన్ ఫిష్ మార్కెట్ షాపులను గుడ్‌విల్ పద్ధతిపై కేటాయించుటకు మరియు బాపూజీ కాంప్లెక్స్, కందుల సూర్యం కాంప్లెక్స్ GF & FF పొందురంగా కాంప్లెక్స్ 'బి' బ్లాక్, క్యాటిల్ డిపో మొదటి అంతస్తు, వంగాయగూడెం చేపల మార్కెట్, కస్తూరిబా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్-2 మరియు న్యూ ఫిష్ మార్కెట్ నందలి షాపులను అద్దె మొత్తముపై కేటాయించుటకు గాను **తేది. 15.03.2024 శుక్రవారం మధ్యాహ్నం గం.3.00** నుండి ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయము ఆవరణయందు బహిరంగవేలము నిర్వహించుటకు నోటీసు జారీ చేయడమైనది.

గుడ్‌విల్ పద్ధతిపై షాపులను కేటాయించుటకు:

వ.నెం	కాంప్లెక్స్ పేరు	మొత్తము షాపులు	గుడ్‌విల్	సాల్వెన్సీ
1.	ఆదివారపు పేట మార్కెట్ కాంప్లెక్స్	13	రూ.25,000/-	రూ.1,00,000/-
2.	లావేటి అప్పలస్వామి మార్కెట్ కాంప్లెక్స్	14	రూ.25,000/-	రూ.1,00,000/-
3.	మెయిన్ ఫిష్ మార్కెట్	2	రూ.1,45,000/-	రూ.1,50,000/-
			రూ.1,00,000/-	రూ.1,00,000/-

అద్దె ప్రాతిపదికపై షాపులను కేటాయించుటకు

వ.నెం	వివరము	మొత్తము షాపులు	డిపాజిట్ మొత్తము	సాల్వెన్సీ
1.	వంగాయగూడెం చేపల చెట్టు మార్కెట్	8		
2.	బాపూజీ కాంప్లెక్స్	2	నగరపాలక సంస్థ వారు షాపుల వారీగా నిర్ణయించిన సాంవత్సరిక అద్దెపై 10శాతము ధవత్తుగా చెల్లించవలయును	రూ.1,00,000/-
3.	కందుల సూర్యం కాంప్లెక్స్ మొదటి అంతస్తు	1		
4.	కందుల సూర్యం కాంప్లెక్స్ కింద అంతస్తు	1		
5.	పొందురంగా కాంప్లెక్స్ 'బి' బ్లాకు సౌత్ గ్రౌండ్‌ఫ్లోర్	1		
6.	పొందురంగా కాంప్లెక్స్ 'బి' నార్త్ గ్రౌండ్‌ఫ్లోర్	1		
7.	క్యాటిల్ డిపో మొదటి అంతస్తు	8		
8.	కస్తూరిభా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్-2	1		

నూతనముగా నిర్మించబడివున్న షాపులను అద్దె ప్రాతిపదికపై షాపులను కేటాయించుటకు

వ.నెం	వివరము	మొత్తము షాపులు	డిపాజిట్ మొత్తము	సాల్వెన్సీ
1	న్యూఫిష్‌మార్కెట్	12	నగరపాలక సంస్థ వారు షాపులవారీగా నిర్ణయించిన సాంవత్సరిక అద్దెపై 10శాతము ధవత్తుగా చెల్లించవలయును	రూ.1,00,000/-

ఇతర వివరములకు ఆఫీసు పని వేళలలో అడిగి తెలుసుకోనగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 7013187783, 9849907144, 9492974794

కమీషనర్, నగరపాలక సంస్థ, ఏలూరు

సార్వత్రిక ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-భీమవరం: ఎన్నికల శిక్షణలో అందించిన సమాచారాన్ని జాగ్రత్తగా అవగాహన చేసుకుని ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరం నందు అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ శిక్షణలో పోలింగ్ నిర్వహణ, ఈవీఎం లు వినియోగం, ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఐటీ అప్లికేషన్స్, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై శిక్షణను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో శిక్షణ కార్యక్రమాలు ఎంతో కీలకమైన వని తెలిపారు. శిక్షణ సమయంలో పూర్తి అవగాహన చేసుకుంటే ఎన్నికల నిర్వహణ సులువుగా ఉంటుందన్నారు. ఈరోజు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ల ద్వారా అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ నేర్చుకున్న విషయాలను ఆయా నియోజకవర్గాల పోలింగ్ అధికారులకు, సహాయ పోలింగ్ అధికారులకు, ఓపివోలకు క్షుణ్ణంగా నేర్పాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా శిక్షణ నోడల్ అధికారి కె.సి. హెచ్. అప్పారావు, జిల్లా కలెక్టరేటు ఏవో పి. పాపారావు, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ సి.హెచ్.దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహశీల్దారు యం. సన్యాసి రావు, టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చెత్తకుండీలో శిశువు మృతదేహం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : స్థానిక ఏడవ వార్డు సచివాలయం సమీపంలో చెత్తకుండీలో ఆడ శిశువు మృతదేహం స్థానికులు గుర్తించారు. మానవత్వం మరచి సభ్య సమాజం తలదించుకునే విధంగా ఐదు రోజుల్లోపు పసికందును కవర్లో పెట్టి మున్సిపల్ చెత్త కుండీలో కసాయిలు పారేశారు. పేగు కోత ఆరకుండానే పసి కందును చెత్త కుప్ప పాలు చేసిన వైనం తో ప్రజలు తీవ్ర ఆందోళన చెందారు. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకుని పసికందు మృతదేహాన్ని పట్టణ ఎస్ఐ సుధాకర్ రెడ్డి పరిశీలించారు. పోలీసులతో పాటుగా ఘటన స్థలానికి చేరుకుని పంచనామాలో ఆరోగ్య శాఖ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం శిశువు మృతదేహాన్ని తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి పోలీసులు తరలించారు.

మతిస్థిమితం కోల్పోయిన పవన్

ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ విమర్శ

విశాలాంధ్ర -భీమవరం టౌన్: జనసేన నేత పవన్ కళ్యాణ్ కు మానసిక స్థితి సరిగా లేదని ముందుగానే మంచి హాస్పి టల్‌కి చూపించుకోకపోతే సినీ ఇండస్ట్రీ మంచి నటుడును కోల్పోతామని ఆయన ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ గత నెలలో భీమవరం వచ్చినప్పుడు ,గ్రంధి శ్రీనివాస్ సౌమ్యుడన్న పవన్ నోటితోనే అమరావతిలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భీమవరం ఎమ్మెల్యే రౌడీ, గుండా, వారిని తరిమికొట్టాలని వ్యాఖ్యలు చేయడం దీనిని బట్టి తన మానసిక పరిస్థితి బాగోలేద నిఅర్థమవుతుందన్నారు.పవన్ కళ్యాణ్ తన హౌస్ కి భీమవరంలో భూమి ఇవ్వకుండా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస రావు అడ్డుపడ్డాడని వ్యాఖ్యానించడం సరికాదన్నారు. అవసరమైతే తన సొంత భూమిలో ఎకరం భూమి కావాలా, 2 ఎకరాల భూమి కావాలో రమ్మనండి ఇస్తానని సవాలు చేశారు. .ఎన్ని పార్టీలు కూటమిగా కలిసొచ్చినా ముఖ్యమంత్రి జగన్ ని ఏమి చేయలేరని, తనను కూడా ఎదుర్కొనే దమ్ము లేక పవన్ కళ్యాణ్ పారిపోతున్నారన్నారు.

నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం: నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్‌డి దుర్గా మహేశ్వర రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఏపిగుంట గ్రామంలో ప్రభుత్వం వారిచే నిషేధించబడిన నాటు సారా విక్రయిస్తున్నారనే సమాచారంతో తన సిబ్బందితో బుధవారం దాడి చేసి వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుండి 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని చింతలపూడి కోర్టుకు రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.

చరిత్ర వారసత్వ సంపద భావి తరాలకు తెలపాలి

విశాలాంధ్ర -భీమవరం: సంస్కృతీ సంప్రదాయాలను అధ్యయనం చేయుట ద్వారా మన సంస్కృతి లో ఉన్న ఔన్నత్యం, శాస్త్రీయ విజ్ఞానం భావి తరాలకు అందిస్తామని యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భీమవరం యూనిట్ ఛైర్మన్ ప్రొఫెసర్ మట్లపూడి సత్యనారాయణ అన్నారు. "స్టడీ ఆఫ్ హెరిటేజ్ అండ్ కల్చర్ ఇన్ రాయలసీమ డిస్ట్రిక్ట్స్ " పేరుతో అధ్యయనం చేయడానికి పదిహేడు మంది యూత్ హాస్టల్స్ భీమవరం యూనిట్ సభ్యులు రాయలసీమకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వారం రోజుల పాటు తమ బృందం రాయలసీమలోని చారిత్రాత్మక ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాలను సందర్శిస్తామని తమ యాత్ర స్ఫూర్తితో మరింత మంది మన వారసత్వ సంపద ను తెలుసుకోవాలన్నారు. బోనం పాండు రంగారావు, వడ్డీ వెంకట నరసయ్య, వసంతాల భుజంగరావు, డాక్టర్ సాగి సత్యనారాయణ రాజు, కడియం ఈశ్వరరావు తదితరులు హెరిటేజ్ యాత్రకు తరలి వెళ్లారు.

బీమా చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-ఏలూరు: పెదపాడు గ్రామానికి చెందిన తోట కావ్యవల్లి భర్త తోట అనుపమ కుమార్ అబ్రాడ్ లో(విదేశంలో) గుండెపోటుతో మరణించిన దృష్ట్యా బుధవారం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో తోట కావ్యవల్లికి భారత రాయబార కార్యాలయం నుంచి ఎస్.ఆర్.ఐ. పేమెంట్ (ఇన్సూరెన్స్) కింద మంజూరు చేసిన రూ.7 లక్షల48వేల 693ల చెక్కును జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తోట కావ్యవల్లికి అందజేశారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - కలిదిండి: గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం మండలంలోని చిన తాడినాడ, పడమట పాలెం గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. చిన తాడినాడ పంచాయతీ పరిధిలో పల్లి పాలెం గ్రామంలో రూ. 6 లక్షలు నిధులతో మంజూరైన జి ఎస్ పి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎస్సీ కాలనీలో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. విభరామపురంలో రూ 7 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న అంగన్వాడి భవనానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గామంలో నూతనంగా మంజూరైన 27 ఇళ్ల పట్టాలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. రూ 5 లక్షలు తుఫాన్ నిధులతో నిర్మించబోతున్న సిసి రోడ్డు నిర్మాణా నికి శంకుస్థాపన చేశారు. ఎంపీ యుపి స్కూలు దగ్గర రూ.5 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డుకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పడమటి పాలెం గ్రామంలో రూ. 20.80 లక్షలతో నిర్మించిన వైయస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం భవనమునకు రిబ్బన్ కట్ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణకి సహకరించిన చిట్టూరి నాంచారయ్య దంపతులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, ఎంపీపీ చందన. ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PERUMALLA LEELA LAKSHMI SUDHA MADHAVI**, W/o **PERUMALLA NAGA VENKATA NARASIMHA MURTHY**, Resident of 14-1-24, Vasavi Lakshmi Susheel Plaza, Near P.S.M. Girls High School, 14th Ward, Bhimavaram -534201, West Godavari Dist. Andhra Pradesh. Have Changed My Name **PERUMALLA SUDHA MADHAVI** (OLD NAME) to **PERUMALLA LEELA LAKSHMI SUDHA MADHAVI** (NEW NAME) Hence after all my Documents (Aadhar, Pan & etc.,) and correspondence will be continue with my New Name **PERUMALLA LEELA LAKSHMI SUDHA MADHAVI**

అభివృద్ధే ఎజెండాగా టిడిపి,జనసేన, బిజెపి

విశాలాంధ్ర-ఏలూరు: అభివృద్ధే ఎజెండాగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి పనిచేస్తుందని తేదేపా ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ తెలిపారు. బుధవారం స్థానిక మూడవ డివిజన్‌లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాలా బాలాజీ మాట్లాడుతూ గడచిన అయిదేళ్లలో

దేశంలో అనేక రాష్ట్రాలు అభివృద్ధి చెందుతుంటే ఆంధ్రప్రదేశ్ మాత్రం కొన్ని దశాబ్దాలు అభివృద్ధిలో వెనుకబడిపోయిందని విమర్శించారు. ఏడాదిలో 341 రోజులు ఏపి అప్పులు చేస్తూనే ఉన్నదని, సగం రోజులకు పైగా ఓవర్ డ్రాఫ్ట్ లపై ఆధారపడుతోందని కాగ్ నివేదికలు చెబుతున్నాయన్నారు. గడచిన అయిదేళ్లలో దాదాపు రూ.10 లక్షల కోట్ల మేరకు రుణాలు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ నిధులు, ఎస్‌సి, ఎస్‌టి, సబ్ ప్లాన్ నిధులను కూడా మళ్లించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ఇస్తున్న రాయితీలు, సబ్సిడీలు ప్రజలకు చేరడం లేదన్నారు. వివిధ సంక్షేమ పథకాలకు రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్లను విడుదల చేయకపోవ- డంతో అవి నత్తనడక నడుస్తు- న్నాయని విమర్శించారు. నవ శకానికి నాంది పలకడం కోసం ఈ నెల 17వ తేదీన చిలకలూరిపేటలో టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోస్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్ డిఎన్ఆర్

విశాలాంధ్ర - కైకలూరు : ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. కైకలూరు పరిధిలోని 6,5వ వార్డ్ లలో 11వ రోజుగా జరిగిన గుడ్ మార్నింగ్ కైకలూరు కార్యక్రమమునకు నాయకులతో కలసి పాల్గొన్నారు.ఈ

సందర్భముగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజలకు శుభోదయం పలుకుతూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఏ గడప గడపకు వెళ్లిన ప్రతి ఒక్కరు అన్ని విధాలా మాకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో మీకే మద్దతు నీ తెలుపుతున్నారని ఎమ్మెల్యే డిఎన్ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, జిల్లా ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ రఫీ,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ జంపన కొండరాజు, పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసులు, పల్లివాడ ఎంపీటీసీ బంటుపల్లి సాదు కొండయ్య, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి జాన్ విక్టర్, మహ్మద్ గాలిబ్ బాబు, వైసీపీ సీనియర్ నాయకులు కన్నా రమేష్, చావలిపాడు శ్రీను,బిరుదుగడ్డ క్రీస్తు రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉండి ఎమ్మెల్యేగా ప్రజాక్షేత్రంలోనే ఉంటా

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : తాను ఉండి ఎమ్మెల్యేగా ప్రజా క్షేత్రంలోనే ఉంటానని, తనను నా నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని, వారి కోరిక మేరకు ప్రజాక్షేత్రంలో నిలబడ తానని ఉండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు అన్నారు. బుధవారం భీమవరంలోని తన కార్యాలయంలో విలేకరి సమా

వేశంలో పలు విషయాలు వెల్లడించారు. తాను ఏ పార్టీలో చేరేది, లేదా ఇండిపెండెంట్ గా అయినా పోటీ చేసేదో త్వరలోవెల్లడిస్తాను అన్నారు. తాను 20 సంవత్సరాలుగా శివ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా తన నియోజకవర్గ ప్రజలకే కాకుండా, బయట ప్రజలకు కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని ఆ సేవా భావంతోనే ప్రజలు నన్ను ఆనాడు టిడిపి ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. 2024లో తనను సంప్రదించకుండా చంద్రబాబు వేరే వారికి సీటు ఇవ్వటం తగదన్నారు.ఈ కార్యక్రమంలో ఉండి మాజీ ఏఎంసీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు పాల్గొన్నారు.

పోడూరులో సిఐఎస్ఎఫ్ భద్రతా దళాల కవాతు

విశాలాంధ్ర-పోడూరు: రానున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో నిర్వహణలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలకు భరోసా కల్పించడానికి పాలకొల్లు రూరల్ సి ఐ, పోడూరు యస్ ఐ ల ఆధ్వర్యం లో సి ఐ ఎస్ ఎఫ్ భద్రతా దళాలు బుధవారం పోడూరులో అన్ని వీధులలో కవాతు జరిపారు.ఈ సందర్భంగా పాలకొల్లు రూరల్ సీఐ కె

సతీష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూచూసేటందుకు ఓటర్లు తమ ఓటును నిర్భయంగా ఉపయోగించుకునేందుకు ఈ కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎస్ఐ డి రామ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత మండలంలో ఎన్నికల నియమావళి,నిబంధనలకు అనుగుణంగా అందరూ నడుచుకోవలసిఉంటుందన్నారు. గ్రామాలలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

టెన్త్ విద్యార్థులకు స్టేషనరీ బహూకరణ

విశాలాంధ్ర-ఏలూరు: స్థానిక లక్ష్మరపేట ఏ.ఆర్.డి.జి.కే నగర ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూలు పూర్వ విద్యార్థుల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలకు తయారవుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలలో ఎటువంటి అంతరాయం కలగకూడదని విద్యార్థులకు ప్యాడ్,పెన్ను, స్కేలు, ఎరేజర్, చాక్బర్ మొదలగు స్టేషనరీని

ఇన్‌చార్జి క్రాంతి జయ కుమార్ మాస్టర్ చేతుల మీదుగా అందజేశారు.స్కూలు గ్రౌండ్ డెవలప్మెంట్,స్కూలు బోర్డ్ ఆధునీకరణ, పెయింటింగ్ వేయించడంలో తన వంతు సేవలు అందించిన గొంతిన రామకృష్ణను దుశ్శాలువ, పండ్లు,పూలదండలతో స్కూలు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు పి.వెంకటేశ్వరరావు, సతీష్, మక్కాశ్రీను, హుస్సేన్,గొంతిన రామకృష్ణ,అక్బర్,తోట నాగయ్య,కె రాజేష్, ప్రతాప్ రాజ్, సాయి గోపాల్,స్కూల్ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.పూర్వ విద్యార్థిని,విద్యార్థులు సంఘం నాయకులు గొంతిన రామకృష్ణ మాట్లాడుతూ మంచి ఉన్నత ప్రమాణాలతో విద్యను అభ్యసించి మంచి ఉత్తీర్ణత సాధించి స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులు మంచి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు పూర్వ సంఘం సభ్యులకు కృతజ్ఞతలను తెలిపారు.

సెమీ కండక్టర్ల తయారి హబ్‌గా భారత్

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : సెమీ కండక్టర్ల తయారీ విభాగంలో భారతదేశం స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తుందని బిట్ సిలికా (హైదరాబాద్) మేనేజర్ డాక్టర్ ఎం.నాగ సీతారాం తెలిపారు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్ర ప్రదేశ్ (ఏపీ నిట్)లో వికసిత భారత్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సెమీ కండక్టర్ పరిశ్రమల్లో ఉన్న అవకాశాలు, సవాళ్లు అనే అంశంపై విద్యార్థులకు

బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి సీతారామ్ మాట్లాడుతూ దేశ ఆర్థికాభివృద్ధికి పెట్టుబడులే కీలకమని చెప్పారు. సెమీ కండక్టర్ల ఉత్పత్తికి సంబంధించిన పరిశ్రమలు భారతదేశంలో తగినన్ని లేకపోవడంతో వాటిని ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. భారతదేశంలో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు పలు కంపెనీలు ముందుకొస్తున్నాయని, భవిష్యత్తులో భారత్ సెమీ కండక్టర్ల తయారీ హబ్ గా నిలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కమ్యూనికేషన్, ఎంబెడెడ్, చిప్ డిజైన్ వంటి రంగాల్లో ఉద్యోగ అవకాశాలు, వాటిని ఎలా సాధించాలి, బీటెక్‌లో ఉండగానే స్కిల్స్ ను ఎలా పెంపొందించుకోవాలి అనే విషయాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ లు డాక్టర్ జి.ఆర్.కె శాస్త్రి, డాక్టర్ టి.కురుమయ్య,డాక్టర్ ఎస్.జయరామ్, డాక్టర్ జీబి వీరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-భీమవరం: ఎన్నికల ప్రక్రియలోని ప్రతి అంశంపై అవగాహన, పూర్తి స్పష్టత ఉండాలని, తెలియని ప్రతి విషయాన్ని తెలుసుకోవాలని ఉండి నియోజకవర్గ అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు సి.వి. ప్రవీణ్ ఆదిత్య ఆదేశించారు. బుధవారం జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరులో ఉండి నియోజకవర్గ నాలుగు మండలాలు తహశీల్దార్లు, యంపిడివోలు, మున్సిపల్ కమీషనర్ తో జిల్లా జాయింటు కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నోటిఫికేషన్ జారీ నుండి,

నామినేషన్లు, పోలింగు, లెక్కింపు, ఫలితాలు వెల్లడి తదితర అంశాలపై అధికారులకు దిశా,నిర్దేశం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చెయ్యాలని అలసత్వం, అశ్రద్ధ వహించితే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. వివిధ రాజకీయ పార్టీల వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలను తొలగించాలన్నారు. రాజకీయ నాయకులను కలిసే ప్రయత్నాలను ఎంత మాత్రం చేయకూడదన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎక్కడా ఉల్లంఘన కాకుండా పకడ్బందీగా వ్యవహరించి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉండి నియోజక వర్గంలోని ఉండి, ఆకివీడు, కాళ్ళ,పాలకోడేరు మండలాలు తహశీల్దార్లు, యంపిడివోలు, మున్సిపల్ కమీషనరు, తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మయోజన పథకం కింద మండల స్థాయి కమిటీ,జిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు

కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర ఏలూరు: సాంప్రదా యాల కుల వృత్తిదారులు, హస్త కళాకారులను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథకంపై మండలస్థాయి కమిటీలను నియమించాలని ప్రధానమంత్రి విశ్వకర్మ జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న

వెంకటేష్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో సమావేశం కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన ప్రధానమంత్రి విశ్వకర్మ జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ మండలస్థాయిలో విశ్వకర్మ జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీని నియమించాలని ఈ కమిటీలో ఎంపిడిఓ, ఎపిఎం, ఎఎస్ డబ్ల్యూవో, ఎటిడబ్ల్యూవో(ట్రైబల్) సభ్యులుగా ఉంచాలని, బ్యాంక్ నోడల్ పర్సన్ గా యూనియన్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు వారిని నియమించాలన్నారు. ఈ పథకానికి సంబంధించి పార్మెట్ ను తయారుచేసి మండల కమిటీకి పంపించాలని ఆ ఫార్మెట్ ప్రకారం ధరఖాస్తుదారుడు వివరాలను పొందుపరచి ప్రతి గ్రామాలలో పంచాయితీ సెక్రటరీల ద్వారా సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వం ఈ పథకానికి సూచించిన మార్గదర్శకాలను ప్రకారం దరఖాస్తులను పరిశీలించి గతంలో వృత్తిపరంగా చేపట్టిన ఫొటోతో సహా ధరఖాస్తును మండలకమిటీ స్క్రూటినీచేసి జిల్లా విశ్వకర్మ జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీకి అందజేసేలాగ కమిటీ సభ్యులు సర్కులర్ జారీ చేయాలన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, డిర్ డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, డిపిఓ టి. శ్రీనివాస విశ్వనాథ్, లీడ్ బ్యాంక్ మేనేజరు నీలాద్రి, జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ మేనేజరు ఎ. సుమధురవాణి, స్కిల్ డెవలప్ మెంట్ అధికారి ఘంటా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

విశాలాంధ్ర -ఏలూరు: మొల్ల రామాయణంతో కీర్తి గడించిన మహనీయురాలు ఆతుకూరి మొల్లమాంబ అని జిల్లా బీసీ సంక్షేమ సాధికారత అధికారి అర్.నాగరాణి పేర్కొన్నారు. కవయిత్రి ఆతుకూరి మొల్ల మాంబ జయంతి వేడుకలను

పురస్కరించు కుని బుధవారం కలెక్టరేట్ లోని జిల్లా బిసి సంక్షేమ శాఖ కార్యాలయంలో కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ చిత్రపటానికి ఆమె పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. మొల్లమాంబ తొలి తెలుగు మహిళా కవయిత్రిగా పేరు గడించారన్నారు.వారు రాష్ట్రంలోని కడప జిల్లా బద్వేల్ పట్టణానికి సమీపంలోని మండల కేంద్రమైన గోపవరంలో జన్మించారన్నారు. వీరు రచించిన మొల్ల రామాయణం ఇతర రామాయణాలతో పోలిస్తే చాలా సరళమైనదన్నారు. సామాన్య ప్రజానీకానికి సైతం ఎంతో అర్థమయ్యే విధంగా ఉందన్నారు. కార్యక్రమంలో పలు వసతి గృహాల సంక్షేమ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాల కోసం ఎందరో చేసిన త్యాగాలు విద్యార్థులు తెలుసుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: భవిష్యత్తు తరాల కోసం ఎందరో చేసిన త్యాగాలు విద్యార్థులు తెలుసుకోవాలని, ఆవిష్కరణలు విద్యార్థులు నిరంతరం తెలుసుకోవాలని ఏలూరు ఎ వి ఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహా రావు అన్నారు.

బుధవారం మహనీయుల ఆశయాల కమిటీ నిడమర్రు మండల పరిధిలో స్కూల్స్ లో ఉన్న అన్ని స్కూల్స్ లో జరుపుతున్న సమావేశాల్లో భాగంగా నేడు బువ్వనపల్లి, చానమిల్లి. బావాయపాలెం, క్రొవ్విడి, అడవికొలను గ్రామాల్లో సభలు, సమావేశాలు నిర్వహించారు. మండల ప్రసార కమిటీ సభ్యులు నారపల్లి రమణారావు కోన శ్రీని వాసరావు, ఈ అన్ని స్కూళ్లకుసూ రెడ్డి శ్రీనివాసరావు సౌజన్యంతో మన్యం విప్లవ సారధి అల్లూరి సీతారామరాజు చిత్రపటాలు, వివిధ తేదీల క్యాలెండర్‌ను, కూనపరాజు కుమార్ రచించిన అల్లు అల్లూరి సీతా రామరాజు జీవిత చరిత్ర బుక్స్ ను ప్రచార కమిటీ తరఫున అందజేశారు.

షిరిడి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఏజెన్సీ ప్రాంతమైన కంద్రిక గూడెం గ్రామంలో షిరిడి సాయి బాబా ఆలయం ప్రముఖ దేవాలయంగా గుర్తింపు పొంది నేటికి 25 సంవత్స రాలు పూర్తి చేసుకుంది. ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం చేస్తున్నారు. సుమారు చుట్టుపక్కల 50 గ్రామాల నుండి 1000 నుండి 1500

మంది భక్తులు హాజరవుతున్నారు. ఈ ఆలయ నిర్మాణానికి ముఖ్య కర్త కొయ్యలగూడెం గ్రామానికి చెందిన గంగిరెడ్ల మేఘాల దేవి చేతుల మీదగా ప్రతిష్ట కాబడి నిర్మాణనికి నిధులు ఇచ్చారు. బుధవారం 25 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా గంగిరెడ్ల మేఘల దేవి ని ఆలయం తరుపున ఘనంగా ఆలయ మర్యాదలతో సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు హాజరయ్యారు.

జనసేన సంబరాలు

విశాలాంధ్ర-నరసాపురం: నర్సాపురం అసెంబ్లీకి ఉమ్మడి అభ్యర్థిగా జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ పేరు ప్రకటించడంతో నియోజకవర్గంలో జనసైనికులు సంబరాలు జరుపుకున్నారు. అధినేత పవన్ కళ్యాణ్‌ను కలుసు కుని విజయవాడ నుంచి నియోజకవర్గానికి వచ్చిన నాయకర్‌కు జనసైని కులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పట్టణంలో వేలాది వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు స్వచ్ఛందంగా ర్యాలీకి

తరలివచ్చారు. నాయకర్ నాయకత్వాన్ని బలపరచాలి అంటూ జన సైనికులు చేసిన నినాదాలు మారుమ్రోగాయి. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా తన పేరు ప్రకటించడం ఆనందదాయకంగా ఉందన్నారు. తెలుగుదేశం, బిజెపి, పార్టీల నేతలను కలిసి తన అభ్యర్థిని బలపరచాలని కోరుతానని తన విజయం కోసం సహకరించాలని విజ్ఞప్తి చేస్తానన్నారు. అధికార పార్టీ పట్ల అన్ని వర్గాలలో వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన,బిజెపి బలపరిచిన అభ్యర్థులు విజయం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు.

సేవా దృక్పథంతో పనిచేయాలి

విశాలాంధ్ర- ఏలూరు: ప్రతిఫలాక్ష లేకుండా సేవా దృక్పథంతో పనిచేయటమే ఎన్జీవోల లక్ష్యంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తెలిపారు. ఏలూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనమునందు

బుధ వారం పశ్చిమ గోదావరి జిల్లాలోని వివిధ ఎన్జీవో సంఘాలతో కె. రత్న ప్రసాద్ సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కె . రత్న ప్రసాద్ మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడిన ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని, రిమోట్ ఏరియాలోని ప్రజలకు ఆరోగ్యం, విద్య మొదలైన విషయాల పైన అవగాహన కల్పించాలని కోరారు. బాల్య వివాహాల వలన కలిగే చెడు దృక్పథాల పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఎన్జీవోలు ప్రజలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు వారధిగా పనిచేయాలని న్యాయ సేవాధికార సంస్థల అందించి ఉచిత సేవల పైన అవగాహన కల్పించాలని తెలియజేశారు.చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మునీశ్వర మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు నాణ్యమైన ఉచితముగా న్యాయాన్ని అందించే ఉద్దేశంతో ఏర్పడినదే ఎల్.ఎ.డి.సి., వ్యవస్థ పని చేస్తుందని కావున ప్రజలు ఈ ఉచిత న్యాయ సేవలను అవసరమైన వారు పొంద వచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎన్జీవోయేతర అజయ్ బాబు, డోమ్నిక్,ఇతర ఎన్జీవో సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పోలవరం నియోజకవర్గస్థాయి పివో, ఎపివోలకు శిక్షణ

విశాలాంధ్ర-బుట్టాయిగూడెం: ఎన్నికల ప్రక్రియలో ప్రధానమైన పోలింగ్ కు సంబంధించి విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు భూమిక అత్యంత కీలకమైనదని ఐటిడిఏ పివో, ఆర్వో ఎం. సూర్యతేజ అన్నారు.

బుధవారం బుట్టాయిగూడెం మండలం కె.ఆర్.పురం ఐటిడిఏలో పోలవరం నియోజకవర్గస్థాయి పివో, ఎపివోలకు ఎన్నికల నిర్వహణ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పివో, ఎపివో లు ఎన్నికల నిర్వహణకు సంబంధించి వారి విధులు, బాధ్యతలను ఆయన వివరించారు. ఈవిఎం, వివిప్యాట్ పనితీరును కూడా శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వారికి వివరించారు. మాక్ పోల్ నిర్వహణ ప్రాముఖ్యతను వివరించారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అవసరమైన అన్ని విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

విద్యార్థులు నైపుణ్యంతో పదును పెడితే విజయం

విశాలాంధ్ర -కలిదిండి: విద్యార్థులు తమ లక్ష్యం కోసం నైపుణ్యంతో పదును పెడితే విజయం వరిస్తుందని రిటైర్డ్ ప్రొఫెసర్, కెరీర్ ట్రైనర్ సూదాబత్తుల విజయకుమార్ విద్యా ర్థులకు సూచించారు. బుధవారం మండలంలోని ఆరుతెగలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో 6 నుంచి 9 వ తరగతులలో ప్రథమ, ద్వితీయ

శ్రేణి సాధించిన విద్యార్థులకు మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మెమెంటో, ప్రశంసా పత్రం, నగదును అందజేశారు. తర్వాత విజయకుమార్ విద్యార్థులకు కెరిర్ గైడెన్స్ ను బోధించారు . విద్యార్థులు తమ అభిరుచికి అనుగుణంగా ఉన్నత విద్యలో అవసరమైన నైపుణ్యాలను అలవర్చుకొని లక్ష్యం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. తాము ఎంచుకున్న వృత్తి ఉద్యోగాల కోసం విలువలతో కూడిన విద్య, క్రమశిక్షణ, మానసిక శారీరక శ్రమ మాత్రమే కచ్చితంగా విజయ తీరాలకు చేరుస్తాయని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తు అనే కలను ఊహించుకొని కావలసిన సానుకూల నైపుణ్యాలను అవగాహన చేసుకుంటే ఏదైనా సాధించగలరని తెలిపారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు 2022-23 విద్యా సంవత్సరానికి గాను 6,7,8,9, తరగతుల్లో అత్యధిక మార్కులు సాధించిన మొదటి, రెండవ స్థానాలు పొందిన విద్యార్థులకు రూ. 5200 ఆర్థిక ప్రోత్సాహకాలను అందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇన్చార్జి హెచ్‌ఎం మరీదు. పునరాజు, మండల మానవత సేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గోదావరి. సత్యనారాయణ, చైర్మన్ పేటేటి. వివేకానంద, సెక్రటరీ చక్కా జగన్, పత్తి. శ్రీనివాస్, కలిదిండి ఆంజనేయులు,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు ప్రాముఖ్యతపై అవగాహన

40వేల మంది విద్యార్థులతో స్వీప్ కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో భవిష్యత్తు ఓటు ప్రాముఖ్యత తెలియజేస్తూ విద్యార్థులతో అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.అబ్రహం అన్నారు. జిల్లా వ్యాప్తంగా 191 జడ్పీ స్కూల్స్ లో, 7 మునిసిపల్ స్కూల్స్ లో విద్యార్థులతో క్విజ్, ర్యాలీలు, మానవహారాలు తదితర కార్యక్రమాలు చేపట్టగా సుమారు 40వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. వైద్య

సిబ్బంది పాల్గొన్నారన్నారు.3,500 మంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొని 40వేల ఓటర్ల భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, మానవహారాలు చెప్పట్టడం జరిగిందని అన్నారు.

ఎన్నికల కంట్రోల్ రూమ్ పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: ఎన్నికల సమయంలో ప్రజల నుండి అందే ఫిర్యాదులపై సమగ్ర చర్యలు తీసుకునేలా సిబ్బందికి శిక్షణ అందించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్, పర్యవేక్షణ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ప్రజల ఫిర్యాదుల రూపంలో తెలియజేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్లు 18002331077 , 1950 ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెంబర్ల కు ప్రజలు తమ ఫిర్యాదులు తెలియజేయవచ్చన్నారు. ఫిర్యాదు చేసే

వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. సదరు టోల్ ఫ్రీ నెంబర్ పై విస్తృత ప్రచారం ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలు, ఇతర అంశాలపై ప్రజల నుండి అందే ఫిర్యాదులు, వివిధ ప్రసార మాధ్యమాలలో వచ్చే సమాచారాన్ని, ప్రజల నుండి ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగానికి తెలియజేయడం, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారం గురించి పంపడం, తీసుకున్న చర్యలను జిల్లా యంత్రాంగానికి తెలియజేయడం వంటి విధులను జిల్లా ఎన్నికల పర్యవేక్షణ కేంద్రం సిబ్బంది నిర్వర్తించవలసి ఉంటుందన్నారు. ఈ అంశాలపై సదరు సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఆర్ఓ డి. పుష్పమణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి కె. కాశీ విశ్వేశ్వరరావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీభూలక్ష్మి దేవి అమ్మవారి ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -జీలుగుమిల్లి: శ్రీభూలక్ష్మి దేవి అమ్మవారి దయ వలన అంతా మంచే జరుగుతుందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు నియోజకవర్గ ఇన్‌చార్జి తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం దర్భ గూడెం గ్రామంలో శ్రీభూలక్ష్మి దేవి అమ్మవారి 49 వ వార్షికోత్సవ ఉత్సవాలను వారు ప్రారంభించారు. అమ్మవారికి ప్రత్యేక

పూజలు నిర్వహించారు.నేటి నుండి 17 వ తేదీ వరకు జరిగే ఉత్సవాలలో వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తారని కమిటీ వారు తెలిపారు. అనంతరం బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. దర్భగూడెం సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు, సర్పంచ్ సున్నం ఉషారాణి, ఎంపీటీసీ కంచర్ల సుధారాణి, పంచాయతీ ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి, తాటియాకుల గూడెం ఎంపీటీసీ సున్నం సురేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు నియోజకవర్గస్థాయి పివో, ఎపివోలకు శిక్షణ

విశాలాంధ్ర-ఉంగుటూరు: రానున్న ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియలో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పాత్ర ఎంతో బాధ్యతాయుతమైనదని ఏలూరు ఆర్డిఓ, ఉంగుటూరు ఆర్వో ఎన్ఎస్ కె ఖాజావలి అన్నారు. బుధవారం నారాయణపురం జెడ్పి ఉన్నత పాఠశాలలో ఉంగుటూరు నియోజకవర్గస్థాయి పివో, ఎపివోలకు ఎన్నికల నిర్వహణ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పివో,

ఎపివో లు ఎన్నికల నిర్వహణకు సంబంధించి వారి విధులు, బాధ్యతలను ఆయన వివరించారు. ఈవిఎం, వివిప్యాట్ పనితీరును కూడా శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వారికి వివరించారు. మాక్ పోల్ నిర్వహణ ప్రాముఖ్యతను వివరించారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అవసరమైన అన్ని విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని రెండు షిఫ్టులుగా నిర్వహించారు. తొలుత స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవరంలోని గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు.

పోలింగ్ శాతం పెంపు లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఏలూరు : రానున్న ఎన్నికలలో జిల్లాలో ఏథికల్ ఓటింగ్ జరిగే విధంగా, పోలింగ్ శాతం పెంచే లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు జరుగుతున్నాయని స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ఈదర సుబ్బమ్మదేవి నగర ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో ఓటుహక్కు వినియోగంపై

ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించి భవిష్యత్తు ఓటర్లతో ఓటుహక్కు వినియోగంపై మాట్లాడారు. 2019 సర్వత్రిక ఎన్నికలలో 79.77శాతం రాష్ట్రంలో పోలింగ్ నమోదు కాగా ఏలూరు జిల్లాలో 83.75శాతం నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో అత్యల్పంగా ఏలూరు నియోజకవర్గంలో ఓటింగ్ శాతం 68.10 శాతంగా నమోదయ్యిందని, ఇది రాష్ట్ర అవేరేజ్ కన్నా తక్కువని భవిష్యత్తు ఓటర్లు అయినా విద్యార్థులకు వివరించారు. జిల్లాలో 409 పోలింగ్ కేంద్రాలలో రాష్ట్రంలో నమోదైన పోలింగ్ శాతం కన్నా తక్కువ ఓటింగ్ నమోదు అయ్యిందని దీనికి ప్రధాన కారణం పట్టణ ప్రాంతాలలో ఉన్న ఎగువ శ్రేణి వర్గం, యువత ఓటింగ్ ప్రక్రియలో భాగస్వామ్యం కాకపోవడమని అన్నారు. అందుకే రానున్న ఎన్నికలలో 92 శాతం ఓటింగ్ శాతం పెంచే విధంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఓటర్స్ టర్న్ అవుట్ ప్రణాళికను ఆమోదించారని దానిలో భాగంగా జిల్లాలో అన్ని ప్రాంతాలలో స్వీప్ కార్యక్రమాలు చేపడుతూ ఓటర్లను చైతన్య పరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ మహమ్మద్ షరీఫ్, కె. లీలా ధరిణి, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో ఎమ్మెల్యే డీఎన్ఆర్ దూకుడు

విశాలాంధ్ర - కైకలూరు : రాష్ట్ర రాజకీయాల్లో కైకలూరు కు మంచి గుర్తింపు వుంది.ఆఖరి నిమిషం వరకు అధిష్టానం,ప్రతిపక్షం గానీ అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయించకపోవడంతో కార్యకర్తల్లో గందరగోళం నెలకొంది. ఇరు పార్టీల అభ్యర్థులు నియోజక వర్గంలో తమ దైన శైలిలో ప్రచారానికి నిమగ్నమయ్యారు. దీంతో ప్రతిపక్షం

తెలుగుదేశం పార్టీలో పోటీలో ఎవరికి వారు నాదే టిక్కెట్టు అని ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అధికార పార్టీ లో ఈ సారి వై ఎస్ ఆర్ సీపీ పార్టీ కైకలూరు గడ్డపై మరోసారి గెలుపు మాదే అంటూ కార్యకర్తల ధీమా ఎన్నికల కోడ్ రాకముందే వైసీపీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు దూకుడు చూపిస్తున్నారు.ఓ వైపు తాను ప్రతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గంలో అను నిత్యం ప్రజల్లో ఉంటూనే మరో వైపు తన కుటుంబ మహిళా సభ్యులను ప్రచార రంగంలోకి దింపి వైసీపీ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని శివారు గ్రామాల నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు.ఎమ్మెల్యే డీఎస్ఆర్ సతీమణి వీరకుమారి,ఇద్దరు కొడళ్లు,పలువురు కుటుంబ సభ్యులు ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగన్ ని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అలుపెరగకుండా కష్టపడుతున్న ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు ని మరోసారి గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు.